జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 8-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 93 పేజీలు: 8 వెల : రూ.7



* బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాపై ప్రత్యేక దృష్టి * రణస్థలం నుంచి ఇచ్ఛాపురం వరకూ సుడిగాలి పర్యటన * అన్ని పోలీస్‌స్టేషన్లలో విస్తృతంగా తనిఖీలు * కొరడా విదిలిస్తునే.. మరోపక్క పోలీసులకు భరోసా * క్రైం రేటు నియంత్రణకు పోలీసులతో తరచూ సమీక్షలు
* నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలపై ఆరా
*గంజాయి బ్యాచ్‌లపై ఉక్కుపాదం మోపాలంటున్న నగరవాసులు

## ఎస్పీ సాబ్..
# మీరు సూపర్!

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 7 (వార్త):** శ్రీకాకుళం ఎస్పీగా గతనెల 15న బాధ్యతలు స్వీకరించిన కేవీ మహేశ్వరరెడ్డి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్పీగా తొలి పోస్టింగ్ శ్రీకాకుళంలోనే కావడంతో ఆయన అచితూచి అడుగులు వేస్తున్నారు. నేర నియంత్రణ, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలతో పాటు పోలీసుల సంక్షేమంపై దృష్టి సారించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేందుకు కృషి చేస్తానన్నట్టుగానే ఇటు రణస్థలం నుంచి అటు ఇచ్ఛాపురం వరకూ అన్ని పోలీస్‌స్టేషన్లు, చెక్‌పోస్టులను సుడిగాలి పర్యటన చేసి తనిఖీలు చేశారు. జిల్లా స్థితిగతులపై పోలీసు అధికారులతో సమీక్షిస్తూ తగు చర్యలు చేపడుతున్నారు. పోలీసులపై కొరడా విదిలిస్తునే సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెబుతూ వారి సంక్షేమానికి సైతం ప్రాధాన్యమిస్తున్నారు. ఏయే పోలీస్‌స్టేషన్లలో జనరల్ పోలీసులు, పాస్‌పోర్టు పోలీసులు, జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న సి నంబర్లు (అటాచ్‌మెంట్ పోలీసులు) ఎంతమంది ఉన్నారన్న దానిపై పూర్తిస్థాయిలో జాబితాలు తెప్పించుకున్నట్టు తెలిసింది. కొందరు పోలీసులు కలెక్షన్ ఏజెంట్లు ఉన్నారన్న విమర్శలు రావడంతో వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు సమాచారం. అలాగే జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీకోసంలో నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు.

### నగరంలో విస్తృత తనిఖీ

శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ సమస్య క్రమబద్ధీకరణకు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి.. నడుం బిగించారు. బుధవారం సాయంత్రం నగరంలోని పలు ముఖ్య కూడళ్లు, మార్కెట్ ప్రదేశాలను శ్రీకాకుళం రూరల్ సిఐ, రెండవ పట్టణ సిఐ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి పరిశీలించారు. పొట్టి శ్రీరాములు జంక్షన్, ఇలిసిపురం రైతు మార్కెట్, గుజరాత్ పేట, హయత్ నగర్ మార్కెట్ ప్రదేశాలకు వెళ్లి అక్కడి వారితో మాట్లాడారు. పీఎస్ఆర్ జంక్షన్ వద్ద ఆటోడ్రైవర్లతో ఎస్పీ మాట్లాడుతూ పార్కింగ్‌నకు నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు.

### ఇది నా నెంబరు.. 6309990800.. సమస్య ఉంటే నేరుగా ఫోన్ చేయండి: ఎస్పీ

మహిళ డిగ్రీ కళాశాల వద్ద జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి విద్యార్థినులతో బుధవారం మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. కళాశాలకు వెళ్లి వచ్చేటప్పుడు ఆకతాయిలు నుంచి ర్యాగింగ్, ఇవ్ టీజింగ్ వంటి సమస్యలు ఉంటే నేరుగా తన ఫోన్ నెంబర్ 6309990800కు సంప్రదించాలన్నారు. లేకుంటే 100కు ఫోన్ చేయాలన్నారు. కళాశాల పరిసరాల్లో నిరంతరం పోలీసు పెట్రోలింగ్ ఉంచుతామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.





## పారా బ్యాడ్మింటన్ క్రీడాకారునికి..
# కేంద్ర మంత్రి రాము సాయం

* ఇండోనేషియా పారా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌కి టెక్కలి వాసి పూర్ణారావు ఎంపిక * ఆర్థిక సహకారం కోసం దాతల వైపు ఎదురుచూపు
* రూ.1.5 లక్షల స్పాన్సర్ షిప్ మంజూరు చేయించిన రామ్మోహన్ నాయుడు

**టెక్కలి, ఆగస్టు 7(నేడు న్యూస్):** ఉత్తమ ప్రతిభతో దివ్యాంగాన్ని ఎదిరించి, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న టెక్కలి వాసి చాపర పూర్ణారావుకి కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మద్దతుగా నిలిచారు. సెప్టెంబర్లో ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌కి ఎంపికైన పూర్ణారావు ఆ పోటీలలో పాల్గొనేందుకు పేదరికంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఈనెల 4న కేంద్రమంత్రిని కలిసి అతడు తన సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన ప్రతిభకు వైకల్యం, పేదరికం అడ్డం కారాదని ప్రోత్సహించి, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు డ్రీమ్ లెవెన్ క్రీడా సంస్థ ప్రతినిధులతో స్వయంగా మాట్లాడి.. రెండు రోజుల్లోనే వంద శాతం స్పాన్సర్ షిప్ మంజూరు చేయించారు. ఇండోనేషియా పర్యటనకు అవసరమైన రూ.1.5 లక్షల నిధులను కేటాయించేలా చేశారు. వివరాలను క్రీడాకారుడికి సైతం ఫోన్ ద్వారా తెలియజేశారు.

### కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారుడు..

టెక్కలి మండలం శ్రీరంగం గ్రామానికి చెందిన పూర్ణారావు 21 ఏళ్ల వయస్సులో రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో వెన్నెముక పూర్తిగా దెబ్బతింది. అయితే మనో ధైర్యంతో వైకల్యాన్ని ఎదిరించిన ఆయన.. స్వయం కృషితో పారా బాడ్మింటన్ క్రీడాకారుడిగా ఎదిగాడు. ఇప్పటికే దేశం తరఫున వివిధ అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొని, 7 పతకాలు సాధించడంతో పాటు 33వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. కేంద్రమంత్రి ప్రోత్సాహం, సాయం మరువలేనిదంటూ పూర్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. వంద శాతం దేశానికి పతకం సాధించేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## ఎమ్మెల్సీ దృష్టికి 'భామిని' సమస్యలు

భామిని, ఆగస్టు 7 (వార్త): భామిని మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్సీ హరిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రుంకు కిరణ్ బుధవారం తెలిపారు. శాసనమండలిలో ఆ సమస్యలు ప్రస్తావించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని చెప్పారు. ఆయన వెంట శ్రీకాకుళం జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు గర్భాన సత్తిబాబు, భామిని మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆదివాసీ దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

■ ఐటీడీఏ పీవో రాహుల్‌కుమార్‌రెడ్డి



సీతంపేట, ఆగస్టు 7(వార్త): ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలని పీవో టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.బుధవారం ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో కార్యక్రమం నిర్వహించాలన్నారు. 9వ తేదీ ఉదయం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గిరిజన సంస్కృతికి సంబంధించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. ఐటీడీఏ ఆవరణ, స్టేడియం వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో చిన బాబు, ఎంపీడీవో గీతాంజలి, పాలకొండ మున్సిపల్ కమి షనర్, ఉపాధిహామీ ఏపీడీ, హౌసింగ్ డీఈ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 'మరువలేని వ్యక్తి పాపారావు'

పాలకొండ, ఆగస్టు 7 (వార్త): మంచి మనసున్న మనిషి అందరి హృదయాల్లో చిరస్థాయిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న స్వర్గీయ కూన పాపారావు చిరస్మరణీయుడని వైసీపీ నేత రమేష్‌బాబు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పల్ల ప్రతాప్ అన్నారు. ఇండియన్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూన పాపారావు ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన స్నేహితులు కూన సంస్మరణార్థం బుధవారం పాలకొండలోని వెంకటరాయుని కోనేరు వద్ద అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపారావు కుటుంబంతో తమకు ముప్పై ఏళ్ల అనుబంధం ఉందని, ఆయన లేని లోటు తీరనిదన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ముందుడేవారన్నారు. పాత్రికేయులను ఏకతాటిపై నడిపించి వారికి ఆయన సేవలందించిన తీరు పలువురికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో సురేష్‌కుమార్, గ్రంథాలయ నిర్వాహక సభ్యులు సాహిని శివప్రసాద్ మాస్టర్, మిత్రబృందం మన్మథరావు, నాగప్రసాద్, జెమినీ ప్రసాద్, దుప్పాడ ఉమ, ధర్మ పాల్గొన్నారు.

## ముర్రుపాలే బిడ్డకు సంజీవిని



మందస, ఆగస్టు 7 (వార్త): ముర్రుపాలు బిడ్డకు సంజీవినిలాంటివని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కె.వసుంధరా దేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం బుధవారం మందసలో జరిగింది. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పుట్టిన ప్రతీ బిడ్డ తల్లిపాలతోనే ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. తల్లి పాలల్లో అన్ని రకాల పోషక పదార్థాలు, ప్రొటీన్లు ఉంటాయన్నారు. తల్లి పాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, తల్లి ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటిదని తెలిపారు. బిడ్డకు తల్లిపాలే ముద్దని, డబ్బాపాలు వద్దని తల్లులకు అవగాహన హితవు పలికారు. డబ్బా పాలు కంటే తల్లిపాలే బిడ్డకు సులభంగా జీర్ణమవుతాయన్నారు. బిడ్డకు రోజుకు 8 నుంచి 10 సార్లు తల్లి పాలు పట్టాలన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కంచి బెహరా, టీడీపీ సీనియర్ నేత జి.లక్ష్మీనారాయణ, సూపర్‌వైజర్లు సీహెచ్‌వీ రామలక్ష్మి, పి.జయలక్ష్మి, బి.మంగమ్మ, గ్రామ పెద్దలు, హెల్త్ సిబ్బంది, మహిళా పోలీసులు, వీఆర్వో, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం



నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): యువత చెడు వ్యసనాలు బారిన పడితే సంభవించే పరిణామాలపై కొందరు యువకులు బొరిగివలస గ్రామంలో షార్ట్ ఫిలిం రూపొందిస్తున్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడంతో వచ్చే పరిణామాలపై యువతను అవగాహన చేసేందుకే 'నా కథ' పేరుతో షార్ట్ ఫిలింను చిత్రీకరిస్తున్నామని డైరెక్టర్ గొల్లంగి శివ అన్నారు. ఈ మేరకుమ బుధవారం ఆ ఫిలిం షూటింగ్ ప్రారంభించారు. యువత మత్తుకు బానిస భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, దేశానికి యువత ఎంతో ముఖ్య మని పలువురు వక్తలు అన్నారు.


# మొక్కలే మనిషికి జీవనాధారం





మందస, ఆగస్టు 7 (వార్త): సొండిపూడి పంచాయతీ బాలాజీపురంలో గ్రీన్ ఆర్మీ, గ్రామ యువత, పెద్దలు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ మాట్లాడుతూ మనిషి పుట్టుక నుంచి చనిపోయిన వరకు మొక్కలు చాలా ప్రయోజనకరంగా, జీవనాధారంగా ఉన్నాయన్నారు. వర్షాలు పడే ఈ సమయంలో విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని సమతుల్యం చేయాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తే.. మానవ మనుగడ సాధ్యపడుతుందన్నారు. ఇప్పటికే విపత్తులను చూస్తున్నామని, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొనక తప్పదన్నారు. హనుమాన్ గుడి ఆవరణలో బాదం, కదంబ, వేప, ఉసిరి, మారేడు ఇతర నీడనిచ్చే మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎరుమాకు తులసీదాసు, ఏపీటీఎఫ్ నాయకుడు గవ్వ భీమారావు, కలగళం క్రియేషన్ నగరి కరుణాకర్, గ్రామపెద్దలు లక్ష్మీనారాయణ, బుద్దాన మాధవరావు, యువత పోలవరపు చిరంజీవి శ్యాం సుందర్, శ్రీను, చంద్రారావు, వంశీ, అభి, సాయి, వైకుంఠరావు, అనిల్, లోహిత్ గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకల హేమసుందర్, పలాస వాసి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## 'చేనేత మన వారసత్వం'



నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): చేనేత మన వారసత్వ సంపద అని, దానిని వినియోగించడంతో వస్త్ర నాగరికతకు అద్దం పడుతుందని నరసన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లత అన్నారు. బుధవారం ఆ కళాశాలలో చేనేత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వదేశీ వస్తువులను విడిచిపెట్టి దేశీయ ఉత్పత్తులను వినియోగించాలని, ఇదే రోజున 1905 సంవత్సరంలో తిరుగుబాటు వచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా టెలిఫోన్ స్తంభం




నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): నరసన్నపేట మేజర్ పంచాయతీలోని నాయుడు వీధిలో ప్రమాదకర పరిస్థితిలో టెలిఫోన్ స్తంభం ఒరిగి దర్శనమిస్తోంది. పలు వాహనాల రాకపోకలు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వంగిపోయింది. దీనిపై సంబంధిత అధికారులకు స్థానికులు సమాచారం అందించినప్పటికీ ఎటువంటి స్పందన కనిపించడం లేదని వాపోతున్నారు. ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించాలంటూ వారు కోరుతున్నారు.

# '117 జీవోను రద్దు చేయాలి'




పోలాకి, ఆగస్టు 7 (వార్త): ప్రభుత్వం విడుదల చేసిన 117 జీవోను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు మంగళవారం కోడూరు ఉన్నత పాఠశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు చింతాడ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ అమరావతిలో జరగనున్న 80వ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మూల లక్ష్మణరావు, బొమ్మిడి వెంకట నాగభూషణరావు, కిల్లి లక్ష్మణరావు, మూల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన తహసీల్దార్



నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): నరసన్నపేట మేజర్ పంచాయతీలోని ఒకటో సచివాలయాన్ని తహసీల్దార్ టి.సత్యనారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం సచివాలయానికి వెళ్లిన ఆయన స్థానిక కార్యనిర్వాహణ అధికారి ఎస్.చిన్నారావుకు పరిపాలన అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను వెంటనే అందజేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆక్రమణలపై దృష్టి సారించాలని సూచించారు.

## జలుమూరులో ఉత్సాహంగా అమ్మవారి ప్రతిష్ఠ



జలుమూరు, ఆగస్టు 7 (వార్త): జలుమూరు మండలం పెద్దదూగంలో పాతపట్నం అమ్మతల్లి ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా బుధవారం అమ్మతల్లి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గురు, శుక్ర వారాల్లో ప్రతిష్ఠ ఉత్సవాలతో పాటు ప్రత్యేక పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఎమ్మెల్యే బగ్గు చొరవతో కాలువల్లో జలకళ

నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): నరసన్నపేట నియోజకవర్గంలో జలుమూరు, నరసన్నపేట మండలాలకు సాగునీరు అందించే ఓపెన్ హెడ్ ఛానల్ పూడికతీత పనులకు ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి చొరవ తీసుకుని నిధులు మంజూరు చేశారు. దీంతో వారం రోజులుగా చేస్తున్న పూడికతీత పనులు పూర్తికావడంతో ఓపెన్ హెడ్ ఛానల్స్ కాలువల్లో సాగునీరు ప్రవహిస్తోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 16,000 ఎకరాలకు సాగునీరు అందింది.





## 220 రకాల నాణేల ప్రదర్శన

జలుమూరు, ఆగస్టు 7 (వార్త): జలుమూరు మండలంలోని చల్లవానిపేట గ్రామానికి చెందిన తమ్మినేని రవిబాబు వివిధ రకాలకు చెందిన 220 నాణేలను చల్లవానిపేటలో బుధవారం ప్రదర్శించారు. ఇందులో భాగంగా 1, 2, 5, 10, 20 నాణేలు మొత్తం 220 సేకరించానని తెలిపారు. అరుదైన వాటిని సేకరించడం తనకు అలవాటని చెప్పారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): నరసన్నపేటలోని ఆదివారంపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతు భాస్కరరావు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.. ఆయన కుటుంబసభ్యులను బుధవారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన శివనగర్ కాలనీ చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని గొలివి తిరుపతిరావు కుటుంబసభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు.

## జలుమూరులో విద్యుత్ సరాఫరాకు అంతరాయం



జలుమూరు, ఆగస్టు 7 (వార్త): జలుమూరు సబ్ స్టేషన్ పరిధిలోగల, 11కేవీ శ్రీ ముఖలింగం ఫీడర్ చెట్టుకొమ్మలు తొలగించే నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. జలుమూరు మండలం కిల్లివానిపేట, పెద్దనామానపేట, చిన్ననామాన పేట, గంగాధర్ పేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అంగన్‌వాడీని తనిఖీ చేసిన జేసీ



జలుమూరు, ఆగస్టు 7 (వార్త): మాకివలస గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్‌ఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆ కేంద్రం రికార్డులు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగనవాడీ కేంద్రానికి ఎటువంటి అవసరాలు ఉన్నా ..ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీవో, తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షునిగా మోహన్‌రెడ్డి



ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ( వార్త) : భగవతి శ్రీ స్వేచ్ఛావతి ఆటో యూనియన్ అధ్యక్షునిగా బడే మోహన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు కొండా శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఆటోయూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా దుర్యోధన, సెక్రెటరీగా పైల హరి, క్యాషియర్‌గా తిరుమల ఎన్నికయ్యారు. వీరిని ఎమ్మెల్యే బెందాళం అశోక్ తన క్యాంప్ కార్యాలయంలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'మాకివలస ఆదివాసీలకు న్యాయం చేస్తా'

జలుమూరు ఆగస్టు 7 (వార్త): జలుమూరు మండలం మాకివలస గ్రామంలోని ఆదివాసీలకు అన్ని విధాల న్యాయం చేస్తానని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ అధికారులను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యోగి అక్కడి పరిస్థితిని ఆయనకు వివరించారు.



## శరవేగంగా దేశాయ్ ఛానల్, ఓనిగడ్డ పనులు





బూర్జ, ఆగస్టు 7 (వార్త): ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలతో బూర్జ మండలంలో ప్రధాన నీటి వనరైన ఓనిగడ్డ, దేశాయ్ ఛానల్ సాగునీటి పనులు నీటపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణలో ఊపందుకున్నాయి. ఓనిగడ్డ కాలువ పనులు టీడీపీ నేత కడగల కృష్ణ ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్నాయి. పాలకొండ మండలం అన్నవరం నుంచి బూర్జ మండలంలోని అల్లెన వరకు దేశాయ్ ఛానల్ సాగునీటి కాలువ పనులను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వావిలాపల్లి రాంజీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కడగల కృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో సాగునీటి కాలువలను పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, పూడికలతో పూర్తిగా నిండిపోయి రైతుల పంటలకు సకాలంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వాపోయారు. రాంజీ మాట్లాడుతూ రైతు సాగునీటి కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అన్నదాత పంట పొలాలకు అవసరమైన సాగునీరు అందక పంటలు పండక దుర్భరమైన జీవితాన్ని అనుభవించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఎమ్మెల్యే రవికుమార్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుగా సాగునీటి కాలువ మరమ్మతు పనులు, పూడికతీత చేపట్టేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. దీంతో ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించడంతో తక్షణమే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎట్టకేలకు సాగునీటి పనులు చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రైతుల రుణం తీర్చుకునే అదృష్టం మాకు కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. సాగునీటి కాలువ పనుల్లో ఏ మాత్రం రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో వారాడ రాంబాబు, పెంకి హరిబాబు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలని మార్చరా బాబు..!

నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా కేంద్రా లను రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేటికీ రెండు నెలలవుతున్నా ఆయా కేంద్రాల వద్ద ఇప్పటికీ పేరు మార్చలేదు. జీవో విడుదల చేసిన అనంతరం కూడా జిల్లాలో పలు చోట్ల ఆయా కేంద్రాలను పాత పేర్లతోనే నిర్వహిస్తున్నారని పలువురు తెలిపారు. పేరు మార్పుపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



ఆమదాలవలస, ఆగస్టు7(వార్త) : తల్లీ, బిడ్డ ఆరోగ్యా నికి తల్లిపాలు వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చాపర సుధాకర్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కళాశాల జాతీయ సేవా పథకం, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నియంత్రిస్తుందని, బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. గర్భిణులు బిడ్డకు పాలు ఇవ్వడంతో కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ పీవో జలుమూరు రవికుమార్, రొటేరియన్ జలుమూరు వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు



## స్కూల్ కమిటీ ఎన్నికలకు భద్రత

**నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త):** నరసన్నపేట మండలంలో గురువారం జరుగునున్న స్కూల్ కమిటీ ఎన్నికలలో భాగంగా అన్ని పాఠశాలల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక విద్యాశాఖ అధికారులు అందజేసిన జాబితాలో ఉన్న పాఠశాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

# ఆధునిక సాగుపై అవగాహన అవసరం

*** ఎమ్మెల్యే గొండు శంకర్ * ఘనంగా నైరా వ్యవసాయ కళాశాల 35వ వ్యవస్థాపక దినోత్సవం**




**శ్రీకాకుళం రూరల్, ఆగస్టు7 (వార్త):** రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్స హించాల్సిన బాధ్యత వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులపై ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో భాగమైన నైర వ్యవసాయ కళాశాల 35వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ నైరా కళాశాల విద్యార్థులు క్షేత్ర స్థాయికి వెళ్లినపుడు రైతులకు అధునాతన వ్యవసాయంపై వివరించాలన్నారు. వరి పంటలో అదనపు పోషక విలువలు జోడించే రకాలను విడుదల చేసే దిశగా పరిశోధనలు చేయాలన్నారు. విద్యార్థులు వారి వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడం కోసం యోగా, మెడిటేషన్, క్రీడల్లో పాల్గొని మరింతగా రాణించాలని కోరారు. విద్యార్థులు ఎంఎస్ఎంఈ, భారత తయారీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. శీకాకుళం జిల్లా వ్యవసాయ అధికారి కె.శ్రీధర్ మాట్లాడుతూ ఈ కళాశాల ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్ది వ్యవసాయ, అనుబంధ శాఖలలో ఉత్తమ సేవలు అందిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టి పరిశోధన చేయాలని కోరారు. సభాధ్యక్షులుగా వ్యవసాయ కళాశాల నైరా అసోసియేడిన్ మాట్లాడుతూ నైరా వ్యవసాయ కళాశాల వ్యవస్థాపక పరిస్థితుల నుంచి ప్రస్తుత పరిస్థితుల వరకు జరిగిన అభివృద్ధిని గణాంకాలతో సహా సభకు వివరించారు. అనంతరం ఉత్తరాంధ్ర అన్నదాత విగ్రహానికి పూలమాలలు వేసి రైతు సేవలను గుర్తు చేశారు. వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పలు వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నైరా, అలికాం సర్పంచులు రవీంద్ర, అప్పలస్వామి, కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, వ్యవసాయ పరిశోధన స్థానం ఆమదాలవలస అధిపతి డాక్టర్ జి.చిట్టిబాబు, వ్యవసాయ పరిశోధన స్థానం రాగోలు అధిపతి డాక్టర్ పి.ఉదయ బాబు, వ్యవసాయ పాలిటెక్నిక్ తొగరం అధిపతి డాక్టర్ పి సీతారాం, పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ పి.గురుమూర్తి, పూర్వ విద్యార్థి డాక్టర్ ఎస్‌విఎస్ఆర్‌కే నేతాజీ, ఓఎస్ఎ డాక్టర్ డి.చిన్నం నాయుడు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 15లోగా

# ఈ-పంట నమోదు పూర్తి కావాలి




**శ్రీకాకుళం, ఆగస్టు 7(వార్త):** రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను సెప్టెంబర్ 15వ తేదీలోగా ఈ- పంట పేరిట నమోదు పూర్తి చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ వ్యవసాయ, అను బంధ శాఖల అధికారులను ఆదేశిం చారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ డైరెక్టర్లు శనాపతి ఢిల్లీ రావు, శ్రీనివాసు లతో కలిసి అమరావతి నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సాయంత్రం మాట్లాడారు. జిల్లా కలెక్ట రేట్ నుంచి ఈ సమావేశానికి వ్యవ సాయ దాని అనుబంధ శాఖల ఉన్నతా ధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రైతులకు పంట సాయం, పంట నష్ట పరిహారం, పంటల బీమా, ఇతరత్రా ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ- పంట నమోదు తప్పనిసరన్నారు. దీన్ని బాధ్యతగా తీసుకోవాలని తూతూ మం త్రంగా చేయవద్దని, రైతులు ఒకరకం పంటసాగు చేస్తే మరో పంటను సాగు చేసినట్టు నమోదుచేస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. యజమాని, కౌలుదారు అనే విష యాన్ని స్పష్టంగా నమోదు చేయా లని పేర్కొన్నారు. రీ సర్వే జరిగిన తర్వాత ఉద్యానవన పంటల వివ రాలను మరోసారి ఈ క్రాప్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవ సాయ శాఖాధికారి కే శ్రీధర్ మాట్లా డుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వ్యవ సాయ, ఉద్యాన, రెవెన్యూ, సర్వే సహాయకులతో కలిసి రోజూ కనీసం వారి పరిధిలో 50 ఎకరాలకు తక్కువ కాకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలన, నమోదు చేపడుతున్నామన్నారు. యాప్లో నమోదైన వివరాలతో సరి పోల్చు కుని జియో కో ఆర్డినేట్స్తో సహా పంటల ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తు న్నట్లు వివరించారు. నమోదు చేసిన వివరాలన్నీ తెలియచేసి రైతు వేలిముద్ర తీసుకోగానే యాప్ ద్వారానే సం బంధిత ఫోన్ నెంబర్కు డిజిటల్ రసీదు జారీ చేస్తున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఉద్యానవన శాఖా ధికారి ఆర్ వి ప్రసాద్, మత్స్యశాఖ డిడి శ్రీనివాస్, సెరికల్చర్ ఏడి రాజేంద్ర ప్రసాద్, పలువురు ఏడీలు, ఆయా మండలాల నుంచి మండల వ్యవసా యాధికారులు పాల్గొన్నారు.



## ఎస్పీని కలిసిన సీఐలు

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 7 (వార్త):** సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో జె.ఆర్.పురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.అవతారం, కొత్తూరు సీఐగా బాధ్యతలు తీసుకున్న సీహెచ్ ప్రసాదలు బుధవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం కలిశారు. కాగా, అవతారం శ్రీకాకుళం ట్రాఫిక్ సీఐగా పనిచేసి బదిలీ కాగా, ప్రసాద్ విశాఖ రేంజ్ కార్యాలయం నుంచి కొత్తూరుకు బదిలీపై వచ్చారు.





## హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు7 (వార్త):** హెూంగార్డుగా విధులు నిర్వహిస్తు గత నెలలో మరణించిన కె.శ్రీనివాసరావు కుటుంబానికి సహ ఉద్యోగులు అందించిన ఆర్థికసాయం చెక్కును ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి బుధవారం అందజేశారు. జిల్లాలోని సహచర హెూంగార్డులు ఒక్కరోజు గౌరవ వేతనం రూ.4,11,000లను సమకూర్చారు. ఈ నగదు చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీనివాసరావు సతీమణి ఉదయ కుమారికి ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు శ్రీనివాస్ మరణించడం బాధాకరమని, పోలీసు శాఖ అండగా ఉంటుందని, ఎటువంటి అవసరం ఉన్నా పోలీసు శాఖ తోడుగా ఉంటుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో హెూం గార్డులు విధి నిర్వహణలో ఎవరైనా మరణించిన లేక ఉద్యోగ విరమణ పొందిన వారికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తుకుండా జిల్లాలో పనిచేస్తున్న సహచర హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారి నెలసరి వేతనం నుంచి ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా అందజేసి ఆర్థిక భరోసా కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ జి.ప్రేమ్ కాజల్, ఆర్మ్డ రిజర్వ్ డీఎస్పీ ఎల్.శేషాద్రి పాల్గొన్నారు.



## లైంగిక దాడులను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం

*** పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ**

**పలాస, ఆగస్టు 7(వార్త):** మహిళలపై లైంగిక దాడులను అడ్డుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు బదకల ఈశ్వరమ్మ అన్నారు. బుధవారం పలాస మండలం చిన్ననీలావతి గ్రామంలో పిఓడబ్ల్యూ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏ క్షణం ఏం జరుగుతుందో అన్న అభద్రతతో మహిళలు, వారు తల్లిదండ్రులు నిత్యం ఆందోళన గురవుతున్నార న్నారు. అశ్లీల వెబ్సైట్లు, హింస ప్రవృత్తి కలిగిన సినిమాలు సమాజంలో యధేచ్ఛగా నడుస్తున్నాయన్నారు. వాటి నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేద న్నారు. కాలేజీల్లో, హాస్టల్లో, పని స్థలాల్లో స్త్రీలు అభద్రతగా జీవిస్తున్నారని తెలి పారు. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమం వస్తే నిర్భయ చట్టాన్ని తెచ్చారని, రాష్ట్రంలో దిశా సంఘటనతో దిశా చట్టం తెచ్చారని,. ఈ చట్టాలు ఏవి నేరాలను, నేరస్తులను అదుపు చేయలేకపోతున్నాయన్నారు. ఆదివాసీలు, దళితులు, బలహీన వర్గాల మహిళలే ఎక్కువ అన్యాయానికి గురవుతున్నారన్నారు. సమావేశంలో గుండమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెస్ట్‌ఫీడ్ రూం ప్రారంభం

**పలాస, ఆగస్టు 7 (వార్త):** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బ్రెస్ట్‌ఫీడ్ రూమ్‌ను ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో బిడ్డకు తల్లి పాలిచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ నిర్ణయాన్ని తీసుకోవడం అభినందనీయమన్నారు. బిడ్డకు తల్లి పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించిన ఆర్టీసీ అధికారులు, చొరవ చూపిన ఐసీడీఎస్ సిబ్బందిని కొనియాడారు. ఆమెతో పాటు ఐసీడీఎస్ సిబ్బంది, టీడీపీ నాయకులున్నారు.

## పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**పలాస, ఆగస్టు7(వార్త):** పలాస మండలం సుమ్మాదేవి జంక్షన్ జాతీయ రహదారి సమీపంలో ప్రభుత్వ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సుమ్మాదేవి రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 269/6లో ఉన్న సుమారు 35 సెంట్లు స్థలాన్ని బుధవారం పలాస ఆర్డీవో భరత్ నాయక్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి కేటాయించాలని ఆదేశించడంతో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.సత్యం, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ నిరంజన్, మండల సర్వయర్ గిరి, వీఆర్వో ఖగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ఉండాలి

**లావేరు, ఆగస్టు7(వార్త):** చేనేత కళాకారుల కలలను ప్రోత్స హించడానికి ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడు కుదిటి ఈశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం లావేరు మండలంలోని అప్పాపురం గ్రామంలో చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ నేతకార్మికుల ఇళ్లకు వెళ్లి నేత మగ్గాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నేటి సమాజంలో చేతువృత్తులు కనుమరుగు అవుతున్నప్పటికీ చేనేతకు ఆదరణ ఉందన్నారు. చేతివృత్తులకు గతంలో చంద్రబాబు నాయుడు ప్రబుత్వంలో ఆదరణ పథకంతో వృత్తిదారులను అదుకున్నారని, మరల కూటమి ప్రభుత్వమే రాష్ట్రంలో ఉన్నందున చేనేత కార్మికులకు ఆదుకుంటారన్నారు. చేనేతకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గ్రామంలో చేనేత సొసైటీకి కోటి రూపాయలతో రెండేళ్లలో భవన నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో లావేరు టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పుడి సురేష్, ఏఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, పి.మధుబాబు, మాజీ సర్పంచ్ గంట్యాడ మహేష్ మాజీ ఎంపీపీ ఎం.వెంకటరమణ, ఆర్.ప్రకాశ రావు, రణస్థలం మాజీ ఎంపీపీ డీజీఎం ఆనందరావు, మాజీ సర్పంచ్ ముప్పు డి మురళీమోహన్, నేతకార్మికులు బాసిన దాలిరాజు, బట్టశ్రీను అప్పలస్వామి, లుకలాపు అప్పలనాయుడు, ఎల్ జగ్గన్నదొర, కూటమి నాయకులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఘనంగా తల్లిపాల వారోత్సవం



**ఎల్ఎన్‌పేట, ఆగస్టు7 (వార్త):** లక్ష్మీనర్సుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. లయన్ డా.ఎం.కె.మిశ్రో మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు శ్రీరామరక్ష అని తెలి పారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎగ్జిక్యూటివ్ సూపర్‌వైజర్ ఎంవీఎన్‌బీబీ లక్ష్మీ, ఏఎన్ఎం కె.రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు ఆరుద్ర, విజయలక్ష్మి, సంగీత, ఆశా కార్యకర్తలు కె.లక్ష్మీ, జయలక్ష్మి, గ్రామపెద్ద కె.పోలయ్య పాల్గొన్నారు.



## 'పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం'

**నరసన్నపేట, ఆగస్టు7 (వార్త):** పౌష్టికాహారంతోనే గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఉర్లాం హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ తెలిపారు. బుధవారం నరసన్నపేట మండలం నడగాం అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ హేమలత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల తొమ్మిదో తేదీన గర్భిణులు తప్పనిసరిగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తనిఖీలు చేసుకోవాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యనిస్తాయన్నారు.

## దూకులపాడులో తల్లిపాల వారోత్సవాలు



నరసన్నపేట మండలం దూకులపాడు సచివాలయ పరిధిలో స్థానిక అంగన్వాడి కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బుధవారం చేపట్టిన ఈ కార్య క్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజు మాట్లాడుతూ.. తల్లిపాలే బిడ్డకు రక్షణ కవచమని తప్పనిసరిగా పాలు అందించాలని పేర్కొన్నారు. కనీసం ఆరు నెలల పాటు తల్లిపాలు బిడ్డకు ఇచ్చినట్లయితే ఆరోగ్యవంతంగా ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యదర్శి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**జలుమూరు, ఆగస్టు 7 (వార్త):** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ప్రసన్నలక్ష్మి తెలిపారు. బుధవారం జలుమూరు మండలం అచ్యుతాపురం పీహెచ్సీ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలతోనే బిడ్డ సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు.

## ముర్రుపాలు.. అమృత తుల్యం

పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ దామ మన్మధరావు అన్నారు. జలుమూరు మండలం పాగోడు గ్రామంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తల్లిపాల ఆవశ్యకతను బాలింతలు, గర్భిణీలకు వివరించారు. కార్యక్రమంలో వీరితోపాటు అంగన్వాడి, ఆశా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### చెత్త సంపద కేంద్రాలతో..

# పంచాయతీకి ఆదాయం

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**పొందూరు, ఆగస్టు 7(వార్త):** గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మండలంలోని కొంచాడ గ్రామంలో చెత్త సంపద కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరిగా చేయాలని దీనిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. చెత్త సంపద కేంద్రాల నుంచి వచ్చిన ఎరువలను రైతులకు విక్రయించాలని సూచించారు. దీనివలన పంచాయతీకు ఆదాయంతోపాటు గ్రామాలు పరిశు భ్రంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. ప్రతీ గ్రామంలోగల చెత్త సంపద కేంద్రాలను పంచాయతీ విధిగా నిర్వాహణకుప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.రమేష్‌కుమార్, ఎంపీడీవో సీహెచ్ సూర్యనారాయణ,ఆర్ఐ రాధ, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఖాదీ కార్మికులకు కలెక్టర్ అభినందన

ప్రపంచ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎఎఫ్‌కెకె సంఘంలో బుధవారం ఏర్పాటుచేసిన ఖాదీ వస్త్రాల తయారీని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. తొలుత ఎఎఫ్‌కెకె సంఘం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. పత్తి నుంచి దారంతీసే ప్రక్రియలను, బట్టనేసే విధానాన్ని అధ్యక్ష, కార్యదర్శులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, దండా వెంకటరమణలు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఎఎఫ్‌కెకె సంఘం తరుపున ఖాదీ కార్మికులకు సన్మానించి ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.రమేష్‌కుమార్, ఎంపీడీవో సీహెచ్.సూర్యనారాయణ, ఆర్ఐ రాధ, నేతకార్మికులు, ఎఎఫ్‌కెకె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు... బిడ్డకు అమృతం

*** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, ఆగస్టు7 (వార్త):** మారుతున్న సమాజంలో పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడిపోతున్నామని, కానీ తల్లి పాలు బిడ్డకు అమృతం కంటే ఎక్కువని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయములో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఎమ్మెల్యే శిరీష పాల్గొని మాట్లాడారు. మారుతున్న పరిస్థితుల రీత్యా భార్యా భర్తలిరువురూ ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఉంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితులున్నాయన్నారు. ఓ ముప్పై ఏళ్ల కిందటే డబ్బా పాలు ప్రాముఖ్యత పొంది..తల్లి తన బిడ్డకు పాలనందించే సంప్రదాయాన్ని చెరిపేశాయని నిట్టూర్చారు. అయితే బిడ్డకు తల్లి పాలే శ్రేష్ఠమని, రోగనిరోధక శక్తిని పెంచు తాయన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు తల్లిపాల విశిష్ఠతపై రానున్న తరం ఆరోగ్యంగా ఉండాలని మళ్లీ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళ గర్భం దాల్చినప్పట్నుంచి ఇంట్లోని వృద్ధులు తగు సలహాలు సూచనలిచ్చే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడంతో ఆ బాధ్యతను ఐసీడీఎస్ తీసుకుని, చాలా చక్కగా విధులు నిర్వహిస్తోందని కితాబు నిచ్చారు. పూర్వ పరిచయం లేకపోయినా.. తాము ఉద్యోగం చేస్తున్నామని కాకుండా తమ కుటుంబ సభ్యులకే సేవ చేస్తున్నామనేలా అంగన్వాడీ కార్యకర్తలు తమ విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వారి సేవలు విలువ కట్టలేని వన్నారు. ప్రతి బిడ్డ ఆరోగ్యంగా పెరగడానికి మొదటి నెల నుంచి వారికి పలు సూచనలివ్వడం, తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలు చాలా బృహత్తరమైనవని పేర్కొన్నారు. తల్లి పాల ప్రాముఖ్యతను గడప గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యోగులతో పాటు పాల కులపై కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు మారినా, పార్టీలు ఏవైనా, ఆయా ప్రాంతా ల్లోని ప్రజాప్రతినిధులను కలుపుకొని ఈ తరహా మంచి కార్యక్రమాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. అంతకుముందు పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాన్ని వేడుకగా చేపట్టారు. చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. అనంతరం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద తల్లిపాల కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో లావణ్య, పీడీ శాంతిశ్రీ, డీసీపీవో రమణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, నాయకులు విఠల్‌రావు, బడ్డ నాగ రాజు, లొడగల కామేశ్వరరావు, కుత్తుం లక్ష్మణ, అంగన్వాడీ కార్యకర్తలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



### శివాలయ నిర్మాణానికి

## స్థల పరిశీలన

**హిరమండలం, ఆగస్టు 7 (వార్త):** సుభలాయ్ పునరావాస కాలనీ పంచాయతీలో శివాలయ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చేగువేరా యూత్ ఇటీవల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ బుధవారం సుభలాయ్ పునరావాస కాలనీ పంచాయతీలో శివాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. చేగువేరా యూత్ అధ్యక్షుడు కరణం సంతోష్‌తో పాటు జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు, సర్పంచ్ లంక రోజారాణి మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాలు తరలించటం వలన దేవాలయాలు కోల్పోయాయన్నారు. వాటి స్థానాల్లో ప్రభుత్వం కల్పించిన నిర్వాసిత పునరావాస కాలనీల్లో దేవాలయాలు నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా సుభలాయ్ పునరావాస కాలనీ పంచాయతీలో శివాలయ ఆలయ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఐవీ రమణ మాట్లాడుతూ నివేదికలను రూపొందించి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ఆయన వెంట తహశీల్దార్ బి.వెంకటరమణ, మండల సర్వేయర్ శ్యామలరావు, మండల విస్తరణాధికారి బి.నాగమణి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**హిరమండలం, ఆగస్టు 7 (వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలకు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు తెలిపారు. బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సిఆర్‌పిలు,ఎంఆర్‌సి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు.పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. మండలంలో 45 ప్రాథమిక, ఏడు ప్రాథమికోన్నత, 5 ఉన్నత, కేజీబీవి ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో 2,792 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుదే బాధ్యతని, 50 శాతం తల్లిదండ్రుల హాజరుతో విధిగా ఉండాలని ఆయన సూచించారు. ఒక్కొక్క తరగతికి ముగ్గురు చొప్పున మెంబర్లను ఎంపిక చేసి ఛైర్మన్,ఉప ఛైర్మన్ ఎంపిక పూర్తి చేయాలన్నారు. తక్షణమే సమావేశాన్ని నిర్వహించి మినిట్స్ పుస్తకంలో తీర్మానంతో పాటు సంతకాలు చేయించాలని ఆయన ఆదేశించారు. ఎంపికైన కమిటీ పేర్లను మండల విద్యాశాఖ కార్యాలయానికి పంపించాలన్నారు.

## మానసిక వికలాంగులకు మనోధైర్యం కల్పించాలి



**హిరమండలం, ఆగస్టు 7 (వార్త):** మానసిక వికలాంగ విద్యార్థులకు మనోధైర్యం కల్పించేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఫిజియోథెరిపిస్ట్ గ్రేస్ శాంతి అన్నారు. బుధవారం మండల భవిత కేంద్రంలో మానసిక వికలాంగులకు ఫిజియోథెరిపి సేవలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల తల్లిదండ్రులు అశ్రద్ధ చేయవద్దని, నిత్యం ఫిజియోథెరిపి సేవలు అందజేసినట్లయితే వారు కోలుకునే అవకాశం ఉందన్నారు. ఆమె వెంట ఐసిఆర్‌టి ఎస్.సీతన్నాయుడు ఉన్నారు.



## శిష్ట కరణ సేవా సంఘం భవనం ప్రారంభం

**గార, ఆగస్టు 7 (వార్త):** గార మండల కేంద్రంలో బుధవారం శిష్టకరణ సేవా సంఘం భవనాన్ని జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షుడు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణాలంతా సమష్టిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గార మండల శిష్టకరణ సంఘం అధ్యక్షుడు శాలిహుండం రామకృష్ణ, కార్యదర్శి కస్పా సాయిరాం, దాసుమహంతి మాధవేశ్వరరావు, బలివాడ రాధాకృష్ణమూర్తి, కుమారస్వామి, బలివాడ రేణుకాదేవి, బలివాడ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకుందాం

*** ప్రతి ఒక్కరూ నేత దుస్తులు ధరించాలి * కూటమి ప్రభుత్వంలోనే కార్మికులకు ప్రోత్సాహకాలు * బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు * శ్రీకాకుళం, పొందూరులో చేనేత కార్మికులతో కలిసి భారీ ర్యాలీ**

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు7(వార్త):** దేశ వ్యాప్తంగా చేనేత వస్త్రాలను ధరించి నేత కార్మికులను ఆదుకుందామని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని పొందూరు, శ్రీకాకుళం కేంద్రంగా బుధవారం బీజేపీ జిల్లా శాఖ, చేనేత సెల్ విభాగం, స్వచ్ఛంద సంస్థలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జెమ్ డిజిటల్ మాధ్యమం ద్వారా నేతన్నలు నేసిన వస్త్రాలు దేశవ్యాప్తంగా ఎక్కడైనా అమ్ముకోవచ్చన్నారు. వారికి రుణ సౌకర్యం కల్పించి మగ్గం నేతకు అవసరమైన పనిముట్లను క్లస్టర్ల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక అవసరాలను బట్టి నేతన్నలకు చేయూత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందరం చేనేత వస్త్రాలు వినియోగించి చేనేతని ప్రోత్సహించాలన్నారు. ఈ చేనేత చైతన్య ర్యాలీలో లైన్స్ క్లబ్, జూనియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, మహిళలు చేనేత వస్త్రాలు ధరించి పాల్గొన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చాప్టర్ చైర్మన్ నటుకుల మోహన్, లైన్స్ క్లబ్ జిల్లా ప్రెసిడెంటు, బీజేపీ డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, డాక్టర్ సింధూర, జెసిఐ గ్రీన్ సిటి ప్రెసిడెంటు డి.వరలక్ష్మి, తమ్మినేని ఉషారాణీ, బరాటం




లక్ష్మిలతో పాటు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జి, బీజేపీ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు, గాంధీ, చేనేత సెల్ కన్వీనర్ పైడిరాజు, ఆర్టిసన్ సెల్ జిల్లా కో కన్వీనర్ మోగడ విజయ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజేశ్వరి, రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాడ సంజీవరావు, కోరాడ అప్పలరాజు, మండల అధ్యక్షుడు పూజారి చెల్లయ్య, పైడి చందు, ధార్మిక సెల్ కన్వీనర్ పారనంది విజయ్ కుమార్, భవన నిర్మాణ కార్మికుల సెల్ కన్వీనర్ గురుగుబెల్లి రాజు, లక్ష్మీ నారాయణ, చేనేత సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

### పొందూరులో బీజేపీ ర్యాలీ

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ చేనేత జిల్లా సెల్ ఆధ్వర్యంలో పొందూరులో నేతన్నలతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు. నేతన్నలను ప్రోత్సహించాలంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సెల్ జిల్లా కన్వీనర్ అల్లక పైడ రాజు అధ్యక్షతన జరిగింది. ర్యాలీని ఉద్దేశించి బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నేత కుటుంబాలకు రుణాలు కల్పిస్తూ ఆదుకుంటోందన్నారు. జెమ్ పోర్టల్ ద్వారా డిజిటల్ అమ్మకాలను దేశంలో ఎక్కడికైనా అమ్మకాలు చేసుకునేలా అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, బీజేపీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, ఆర్టిషన్ సెల్ జిల్లా కన్వీనర్ సాతివిల్లి ప్రసాద్, బొండాడ వెంకటేష్, బాసిన దుర్గారావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి, మండల అధ్యక్షులు లోలుగు సింహాచలం, పూజారి చెల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు బలివాడ సత్యారావు, గురుగుబెల్లి రాజు, లక్ష్మీ నారాయణ, సొసైటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.




# జిల్లాలో చేనేతకు ప్రత్యేక గుర్తింపు

*** కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
*** ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం**
***గాంధీ విగ్రహానికి పూలమాలలు**
***నగరంలో భారీ ర్యాలీ**
**ఆకట్టుకున్న చేనేత ఉత్పత్తుల ప్రదర్శన**

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 7 (వార్త):**జిల్లాలో చేనేతకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడి చేనేతకు అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్దది చేనేత రంగమని, అటువంటి రంగాన్ని




మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. చేనేత, జౌళి శాఖ, సిక్కోలు వీవర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో 10వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం బుధవారం స్థానిక బాపూజీ కళామందిర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బాపూజీ కళామందిర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాపూజీ కళామందిర్ ఆవరణలో చేనేత ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కలెక్టర్ మాట్లాడుతూ నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేసిందన్నారు. ఈ పథకాల ద్వారా చేనేత కళాకారులకు మేలు జరిగిందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉంటే రానున్న భవితరాలు చేనేత వస్త్రాలు వాడేందుకు ముందుకు వస్తారన్నారు. పొందూరులో పర్యటించి చేనేత కార్మికు లకు ప్రభుత్వం తరఫున సాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సాయి ప్రసాద్, నాబార్డ్ డీడీ ఎం. రమేష్ క్రిష్ణ, ఆర్ట్ స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ సన్యాసిరావు, ఆప్కో ఐఓ లక్ష్మీనారాయణ, డీవో శ్రీనివాసరావు, ఏడీఓలు రమేష్, చేనేత రంగ ప్రతినిధులు, సంఘ ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.





## పలు కుటుంబాలకు వైసీపీ నేత పరామర్శ

**సారవకోట, ఆగస్టు 7 (వార్త):** వాండ్రాయి గ్రామంలో ఇటీవల మృతి చెందిన జన్నాన చంద్రయ్య కుటుంబాన్ని, బెజ్జి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ మల్లిపురం దాలయ్య కుటుంబాలను వైసీపీ యువనేత, పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్యం బుధవారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ సారవకోట మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పోలాకి కేశవ, గెల్లంకి వెంకటరావు, చిన్న గుజ్జివాడ సర్పంచ్ కొండాల బాబురావు, పెద్ద లంబ సర్పంచ్ ఇసా షణ్ముఖరావు, మాజీ సర్పంచ్ గొర్ల డీల్లీశ్వరరావు, స్థానిక నాయకులు పోలాకి చంద్రరావు, పోలాకి వేణుగోపాల్, వాడవలస రామకృష్ణ, బెలికొలు నూకయ్య, పారసింగి లక్ష్మణరావు, గోక చంద్రరావు, ఎడ్ల రంగారావు తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. అలాగే చీడిపూడి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దుంగ రామారావు కుటుంబాన్ని సైతం పరామర్శించారు.

## జనవరి 18న నవోదయ ప్రవేశ పరీక్ష

**శ్రీకాకుళం, ఆగస్టు7 (వార్త):** జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశాలకు జనవరి 18వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెన్నెల వలస జెఎన్వి ప్రిన్సిపాల్ డి పరశురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 16వ తేదీలోపు https://navodaya.gov.in/nvs/en/Home అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశానికి అర్హత పొందాలంటే విద్యార్థి తప్పనిసరిగా జవహర్ నవోదయ విద్యాలయం ఉన్న సంబంధిత జిల్లాల్లో నివాసి అయి ఉండాలని, విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ఆయా జిల్లాల్లోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు 75 శాతం సీట్లు (వారు 3, 4, 5 తరగతులు గ్రామీణ ప్రాంత పాఠశాలల్లోనే చదివి ఉండాలి) మిగిలిన 25శాతం సీట్లు పట్టణ ప్రాంత విద్యార్థులకు కేటాయించామని అన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు మే 1, 2013 నుంచి జులై 31, 2015 మధ్యలో జన్మించిన వారై ఉండాలని, శ్రీకాకుళం జిల్లాలో ఈ ప్రవేశ పరీక్ష కోసం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జవహర్ నవోదయ ప్రవేశానికి నిర్వహించే రాత పరీక్షలో వచ్చే మార్కులు ఆధారంగా విద్యార్థులను ఎంపిక ఉంటుందని, ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు (మెంటల్ ఎబిలిటీ, అరిథ్మెటిక్, లాంగ్వేజ్) మొత్తం 80 ప్రశ్నలు 100 మార్కులకు 2 గంటల సమయంలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు వెబ్సైట్ను సంప్రదించాలని పరశురామయ్య పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నరసన్నపేట, ఆగస్టు 7 (వార్త):** నరసన్నపేట పట్టణంలో స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామని ఏఈ కె కోటేశ్వరరావు తెలిపారు. విద్యుత్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నామన్నారు. నాయుడు వీధి, కొత్త వీధి, భవానిపురం, గాంధీనగర్, దేశవానిపేట తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని స్పష్టం చేశారు.

## నేటి నుంచి శిక్షణా తరగతులు

**హిరమండలం, ఆగస్టు 7 (వార్త):** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ డిడి స్వరూపారాణి చెప్పారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, జిపిడిపి స్రూటినీ వంటి వాటిపై మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా సర్పంచ్‌లతో పాటు పంచాయతీకార్యదర్శులు హాజరుకావాలని ఆమె సూచించారు.

## వేణుగోపాలరావుకు కళింగ సంఘం నాయకుల పరామర్శ

**బూర్జ, ఆగస్టు 7 (వార్త):** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడి వేణుగోపాలరావు తల్లి ఇటీవల మృతి చెందారు. దీంతో కళింగ సంఘ నాయకులు బుధవారం పరామర్శించారు. కళింగ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ వేణుగోపాలరావు మాతృమూర్తి సమాజ సేవకురాలు అని అన్నారు. వేణుగోపాలరావును పరామర్శించిన వారిలో బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు, తదితరులు ఉన్నారు.




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413